అడల్ట్స్ ఓన్లీ కథ

# నేటి మహిళ

ఎ.రాజరాజేశ్వరి

అప్పటికి పది నిముషాల నుంచీ వినోద్ కోసం బస్టాండులో నిలబడి స్వరూప ఎదురు చూస్తోంది. ఇద్దరూ ప్రేమలో పడి సుమారుగా మూడు నెలల య్యింది. స్వరూప పెళ్ళికి తొందర పడుతుంటే ఆ రోజు ప్రామిస్ చేసాడు.

''పొద్దున్న పదింటికి నాకోసం వెయిట్ చెయ్యి. నిన్ను పికప్ చేసుకుని మా ఇంటికి తీసుకువెళతాను. మా మమ్మీ, డాడీ ముందుగా నిన్ను తీసుకొచ్చి వాళ్లకు చూపించమన్నారు. నువ్వు వాళ్ళకు నచ్చితే 'జాక్‌పాట్' కొట్టేసినట్లే. వెంటనే మీ వాళ్ళతో మాట్లాడి ముహూర్తాలు పెట్టించేస్తారు'' అని హామీ ఇచ్చాడు.

బొయ్యి... మనీ బండి హారన్‌కి స్వరూప ఉలిక్కిపడి చూసింది. ఎదురుగా వినోద్ ''ఏమిటి రాణీగారు కలల్లో తేలిపోతున్నారు. తమరు ఇహ లోకానికి వస్తే బయలుదేరుదాం'' అన్నాడు బండిని 'కిక్' కొట్టి స్టార్టు చేస్తూ.

గులాబీ సినిమాలో హీరోలా ఫీలయిపోతూ బండిని స్పీడుగా నడిపిస్తూ సందులు, గొందులు తిప్పి ఒక డాబా ఇంటి ముందు ఆపాడు. అతడి దర్జాకి ఆ ఇంటికి ఎక్కడా పొంతన కుదరలేదు. ఆమె లోపలికడుగు పెడుతూ ''అదేమిటే! మీ వాళ్ళకి చూపిస్తానని చెప్పి ఇక్కడికి తీసుకొచ్చావు'' అంది చుట్టూ పరికించి చూస్తూ.

''కమాన్ డార్లింగ్! నీకు చెప్పలేదు కదూ! అవసరం లేకపోయినా మా బిజినెస్ కోసం కంప్యూటర్ కోర్సు నేర్చుకుంటున్నాను. ఇంట్లో సాగదని ఫ్రెండ్సుతో కలిసి ఇక్కడుంటున్నాను. అఫ్‌కోర్స్! విడిగా వుంటే బాధ్యత తెలుస్తుందని మా మమ్మీ డాడీలే ఇక్కడుంచారు. నువ్వొస్తున్నావని మా ఫ్రెండ్సుని డబ్బులిచ్చి మరీ సినిమాకి పంపేసాను. ఒక్క నిముషం! నువ్వొచ్చినట్లుగా మా వాళ్ళకి ఫోను చేసి చెప్తాను'' అని ఏదో నెంబరుకి ఫోను చేసి మాట్లాడాడు. ''సరే అయితే! మీ పని చూసుకునే రండి. అది ముఖ్యం కదా! మీరు వచ్చే వరకూ నేను నా కాబోయే శ్రీమతిని కదలనివ్వను. ఈమెను చూసి మీరు కూడా మతిపోగొట్టుకుంటారు అంతందగత్తె'' అన్నాడు.

''ఏమయింది? వినోద్! వాళ్ళు రావడం లేటవుతుందా!'' అంది.

''ప్చ్! బ్యాడ్‌లక్. వారు రెడీ అయి బయలుదేరుదామనుకొనే టైముకి మా కంపెనీ లాయరు వచ్చాడుట. కొన్ని అర్జంటు పనులు చూసుకుని వస్తామన్నారు. ఈలోపుగా నువ్వు టి.వి. చూస్తూండు. నేను కాస్త రిఫ్రెష్ అయి వస్తాను''



అని తన చేతిలోని సెల్‌ఫోను టీపాయ్ మీద పెట్టి లోపలికెళ్ళాడు.

స్వరూప టి.వి. ఆన్ చేసి ఛానల్సు మారుస్తూ కూర్చుంది. వినోద్ సెల్ మోగింది. అతడు వస్తున్న జాడ లేదు. కాల్ ఫ్రమ్ సూర్య అని చూపిస్తోంది. అదేపనిగా మోగడంతో ఆలోచిస్తూ కూర్చుంది ఫోను తీయాలా! వద్దా! అని. కాల్ ఆగిపోయింది. మళ్ళీ నిముషం వ్యవధిలో సెల్ మోగింది. చటుక్కున ఆన్ చేసి చెవి దగ్గర పెట్టుకుంది.

అవతలి పక్కనుండీ, 'అన్ పార్లమెంటరీ' లాంగ్వేజ్ మొదలయ్యింది. ''ఏందిరా! అప్పుడే పని మొదలెట్టేసావా! ఫోనెత్తడం లేదు. ఆ గుంటని చూసినప్పటి నుండీ మాకు నిద్ర పట్టడం లేదు. సరిగ్గా ఒక గంటలో అక్కడుంటాము. నువ్వు ముగ్గురిలోకి దింపావు కాబట్టీ, ముందు బోణీ నీకే వదిలేస్తున్నాం. ఆ తర్వాత నాది, సూర్యగాడిది. దాన్ని ఏం చెప్పి వుంచుతావో నీ ఇష్టం'' ఇంకా ఏం చెప్పేవాడో, గంభీరంగా గొంతు మార్చి ఊ కొట్టి మళ్ళీ మోగకుండా ఫోన్ ఆఫ్ చేసేసింది.

అతడు స్నానం చేసి వచ్చాడు. ''పొద్దుటినుండీ ఒకటే తిరుగుడు, అలసట. నీ కోసం కూల్ డ్రింకు, స్వీట్సు పట్టుకొచ్చాను. ముందు లేచి, స్నానం చేసిరా ఫ్రెష్‌గా వుంటుంది'' అన్నాడు.


''వద్దులే వినోద్! నాకేమంత అలసట లేదు. ఇలాగే బాగుంది'' అని ఒళ్ళు విరుచుకుంటూ, అతడిని క్రీగంట చూసింది.

''నిజమేలే! నువ్విలా వున్నా బాగుంటావు. కూల్‌డ్రింక్ తెస్తాను, తాగుదువుగాని'' అని ఫ్రిజ్‌లోంచి థమ్సప్ తీసాడు. అది ఆల్‌రెడీ ఓపెన్ చేసి వుంది. ఆమె అయిష్టంగా తలూపి, ''ఊహూ! డ్రింక్ వద్దు నాకు. నీ గెస్టుని కాబట్టి నువ్వేమీ అనుకోక ఒక కప్పు వేడి టీ ఇవ్వగలిగితే సంతోషిస్తాను'' అంది.

''ఓ.కె.డియర్! ఈ రోజు సర్వీసు నాది. రెండు నిముషాల్లో తెస్తాను'' అని కిచెన్‌లోకి వెళ్ళాడు. అతడటు వెళ్ళగానే చటుక్కున సెల్ తీసి రెండు నిముషాలు మాట్లాడింది.

అతడు టీ, బిస్కట్లు తీసుకొచ్చాడు. ''ఓ.కే.సార్! నాకోసం చాలా శ్రమ పడ్డావు. కానీ ఒక విషయం మరచిపోయావు. నేను టీ తాగనని తెలిసీ పట్టుకొస్తే నీ వుద్దేశ్యమేమిటి? అడిగానని తెచ్చెయ్యడమేనా'' అంది దబాయిస్తూ. అతడు గతుక్కుమన్నాడు. నిజమే! తమ పరిచయం అయిన రోజే చెప్పింది టీవాసన తనకి పడదని, ఆ సంగతే మరచిపోయాడు. తనొక రియల్ ఫూల్! అనవసరంగా టైము వేస్టు చేస్తున్నాడు.

లేచి నిలబడి వీధి తలుపు గడియపెడుతూ ఆమె వైపు చూసాడు. ఆమె ఆ సంగతే పట్టనట్లుగా టి.వి. చూస్తోంది. అతడు వెనుకగా వచ్చి, ఆమె భుజాల మీద చెయ్యేసి ప్రెస్ చేసాడు. ఆమె ఏమీ అనకపోవడంతో అతడికి ధైర్యం వచ్చింది. చటుక్కున ఆమె భుజం పట్టి లేపి, ఆమెను ఒక ఉదుటున కౌగిలించుకున్నాడు. అతడి చూపులో మార్పొచ్చి కళ్ళు ఎరుపు రంగులోకి మారి కోరికతో జ్వలిస్తున్నాయి. అతడి శ్వాస బుసలు కొడుతోంది. ఆమె ఏమాత్రం ప్రతిఘటించినా తన ధృతరాష్ట్ర కౌగిలిలో ఎముకలు నుజ్జు చేసేలా వున్నాడు.



అయితే అతడి అంచనాకి విరుద్ధంగా ఆమె అతడి మెడచుట్టూ చేతులేసింది. ''ఏయ్! ఏమిటా తొందర ఒక్క టూ మినిట్స్ టైమియ్యి నాకు'' అంది గుసగుసలాడుతూ. అతడి పట్టు సడలింది, నమ్మలేనట్లుగా చూసాడు. ''అయితే... నువ్వు...'' ఆశ్చర్యంగా అడుగుతున్న అతడివైపు కొంటెగా చూసి, అవునన్నట్లు తలూపింది. ''నేనంటే నీకిష్టమని తెలుసు. మరీ ఇంత స్పీడా!'' ఆమె నవ్వుచూసి అతడికి పూర్తిగా ధైర్యమొచ్చింది.

''కొంచెం టెన్షన్‌గా వుంది. నిన్ను నా దాన్ని చేసుకోకపోతే చచ్చిపోయేలా వున్నాను. మనమెలాగూ పెళ్ళి చేసుకోబోతున్నాం కదా! కాదనకు ప్లీజ్!'' అన్నాడు శ్వాసను బలంగా వదలుతూ.


స్వరూప కిలకిలా నవ్వింది ''పెళ్ళికి ముందు ఆ 'అనుభవం' అదో థ్రిల్. మా మావగారొచ్చేవరకూ, నీకు కోపరేట్ చేస్తాను. అయితే దానికి ముందు ఎప్పటినుండో నాదో చిన్న కోరిక తీరుస్తావా మరి!'' అంది గారాలు పోతూ. అతడు పూర్తిగా ఆమె వశంలోకి వచ్చేసాడు. ''ఏం చేయాలో చెప్పు, నువ్వేం చెప్పినా రెడీ'' అన్నాడు ఆమెను చూపులతో నమిలిమింగేస్తూ.

''నేను నువ్వనుకున్నంత బుద్ధిమంతురాలిని కాను. 'ప్రాక్టికల్స్'కి నీతోనే ఫస్టయినా మా ఫ్రెండ్సంతా అప్పుడప్పుడు సి.డి.లు తెచ్చుకుని చూస్తాము. నీలాంటి అందగాడితో పరిచయం అయిన రోజే అనుకున్నాను. నువ్వు నన్ను పెళ్ళి చేసుకోకపోయినా ప్రపోజ్

## పాపం అంకిత!


**'లాహిరి లాహిరి లాహిరిలో' లాంటి సూపర్ హిట్ చిత్రం ద్వారా పరిచయమైన అంకిత ఆ తర్వాత మరో బంపర్ హిట్ సినిమా 'సింహాద్రి'లో హీరోయిన్‌గా నటించింది. కానీ ఆమె కెరీర్ ఝూమ్మంటూ టాప్ కెళ్లకుండా అలాగే నత్తనడకన సాగుతోంది. పైగా ఇప్పుడు వచ్చే వేషాలు ఆంటీ టైపువి కావడం అంకితకే ఇబ్బందికరంగా అనిపిస్తోందిట. కారణం ఏంటంటే- అంకిత తన పర్సనాలిటీ గురించి సరైన శ్రద్ధ వహించకపోవడమే అంటున్నారు సినీ జనాలు. పట్టుమని పాతికేళ్లు కూడా రాని తనకి ఆంటీ వేషాలేంటో అని తెగ వర్రీ అవుతోందిట అంకిత. ప్చ్!!**

చేద్దామని. ఎనీ హౌ! ఇప్పుడు ఇద్దరి ఆశా ఒకటే కాబట్టి సమస్యే లేదు. నేను సిడిలో చూసాను. ఇద్దరు పార్టనర్స్ వెరైటీగా 'గేమ్' ఆడి, పూర్తి సుఖ సంతోషాలు పొందారు. ఇది ఫస్టు టైము కాబట్టి మనకు తట్టుకునే శక్తి వుంటుంది. కనుక ఇద్దరం చెరో పదినిముషాలు ఎవరికి తోచినట్లుగా వాళ్ళు రెచ్చిపోదాము. ఆ టైములో ఏం చేసినా నువ్వుగాని, నేనుగానీ అభ్యంతరం పెట్టకూడదు సరేనా!'' అంది అతడి బుగ్గ సుతారంగా గిల్లుతూ.




అతడి పని రొట్టె విరిగి నేతిలో పడ్డట్లు కాక నెయ్యే వెళ్ళి రొట్టెమీద ఒలిగినట్లయింది. ''నేను రెడీ!'' అన్నాడు సంతోషంతో ఉబ్బితబ్బిబ్బవుతూ.

''గుడ్‌బాయ్‌వి! నువ్వు జన్మలో మరచిపోలేనంత ట్రీట్‌మెంటిస్తాను నీకు. అలా బుద్ధిగా కుర్చీలో కూర్చుని, నేను చెప్పే వరకూ కళ్ళుమూసుకునే వుండాలి మధ్యలో కళ్ళు తెరిచావంటే మన అగ్రిమెంటు క్యాన్సిల్. ఇంకో మాట లేకుండా నేను వెళ్ళిపోతాను'' అంది. ఆ బెదిరింపు బాగానే పనిచేసింది. ''సరే డియర్! నువ్వు చెప్పేవరకూ కళ్ళు తెరవను'' అన్నాడు హామీ ఇస్తూ, కళ్ళు మూసుకున్నాడు.



స్వరూప పక్కగదిలోకి వెళ్ళి బట్టలారేసుకునే ప్లాస్టిక్ వైరుని విప్పదీసింది. అతడిని సమీపించి కదలడానికి వీలులేకుండా కాళ్ళు, చేతులు కుర్చీకేసి గట్టిగా కట్టేసింది. నోటికడ్డంగా ఒక గుడ్డని బలంగా బిగించి కట్టింది. ఏర్పాట్లన్నీ అయ్యాకా ''ఇక మన ఆట మొదలవుతోంది. కళ్ళు తెరవవచ్చు''నని పర్మిషనిచ్చింది. అతడు తనున్న పరిస్థితికి కంగారు పడుతున్నా ఆమె మొహంలో నవ్వు చూసి తమాయించుకున్నాడు.

ఆమె టైము చూపిస్తూ ''సరిగ్గా పదినిముషాలు నా ఛాన్సు రెడీనా!'' అంది. అతడు సరే నన్నట్లు తలూపాడు. ''ఒక్క నిముషం. మా వాళ్ళకి ఫోను చేసి ఇన్‌ఫామ్ చేస్తాను. లేకపోతే సంగతేమిటో తెలియక కంగారు పడతారు''. మూడు నిముషాలు తనెక్కడున్నదీ అన్ని వివరంగా మాట్లాడింది. ప్రతి మాటా అతడికి వినిపిస్తూనే వున్నా ఎటూ కదలలేని నిస్సహాయస్థితి.

స్వరూప అతడిని సమీపించి ''లెటజ్ స్టార్ట్ దిగేమ్!'' అని మొదటగా అతడి జుట్టును తన శక్తి కొద్దీ లాగి పట్టి గుంజింది. అతడు కెవ్వుమన్నాడు. నోటికడ్డంగా గుడ్డవుండడంతో ఆ అరుపు గొంతులోనే ఆగిపోయింది.

''ఆర్ యూ ఆల్ రైట్!'' అంది అతడి వైపు వంగుతూ బాధనణచుకుంటూ తలూపాడు. ''వెరీగుడ్! నెక్స్ట్ స్టెప్! కాస్కోమరి'' అంటూ రెండు చెంపలమీదా లాగిపెట్టి ఆపకుండా ఎడాపెడా వాయించింది. వినోద్‌కి తెలీకుండానే కళ్ళమ్మట నీళ్ళురాసాగాయి. చెంపలు చురుక్కుమంటున్నాయి. ''యూనాటీ! అప్పుడే ఏమయింది? ఏడుస్తున్నావు. ఇంకొక్క అయిదు నిముషాలు టైముంది. తట్టుకోగలిగితే నిజమయిన మగాడివి'' అంది కవ్వింపుగా.

అక్కడ గోడకి తగిలించిన బెల్టుని చేతుల్లోకి తీసుకుంది. ఆమె చేయబోయే పనేమిటో గ్రహింపుకొచ్చిన అతడు వద్దన్నట్లుగా గింజుకోసాగాడు. ఆమె లెక్క చేయక, ఎక్కడ పడితే అక్కడ వాయించింది.

వేరే కథ ఊహించుకుని అర్ధనగ్నంగా కూర్చున్న అతడికి లెదరు బెల్టు దెబ్బలు నరకాన్ని రుచి చూపిస్తోంది. అంతవరకూ కోరికతో ఎర్రబడ్డ కళ్ళు, ఇప్పుడు బాధతో భయంతో ఎర్రబారాయి.

ఇంతలో సెల్ రింగయ్యింది. ఆమె 'వడ్డన' కార్యక్రమం ఆపి ఫోనందుకుంది. సంగతి విన్న ఆమె మొహంలో చిరునవ్వు తొంగి చూసింది. ఫోన్ ఆఫ్ చేసి ''ఇంకొక్క నిముషం మిగిలింది. ఆఖరి వడ్డన కూడా అయిపోతే నాకు ఎప్పటికీ తృప్తిగా వుంటుంది'' అని తలుపు వైపు వెళ్ళి ఒంగుని చెప్పు తీసింది.

''మా మావగారి సంగతేమో! కానీ ఇంకో రెండు నిముషాల్లో 'మీ మావగారు' వస్తున్నారు. నీకు మర్యాదలు చేయడానికి'' అని పాయింటెడ్

## అదీ సంగతి!

**తమిళ చిత్రం 'బిల్లా' తర్వాత 75 లక్షల వరకూ డిమాండ్ చేస్తున్న నయనతార త్వరలోనే కోటి రూపాయలు అడిగినా ఆశ్చర్యం లేదంటున్నారు సినీ జనాలు. ఇంత క్రేజ్ వున్న హీరోయిన్ కదా అని కొంతమంది యాడ్ ఫిలిం మేకర్స్ ఆమెని కలిసి తమకి మోడలింగ్ చేయమని అడుగుతుంటే నయనతార మాత్రం ససేమిరా అంటోందిట. అదేంటి? సినిమా తారలు చాలామంది యాడ్స్‌లో నటించి బోల్డంత సంపాదించేసుకుంటుంటే- నయనతార ఇలా 'నో' చెప్పడం వింతగానే వుంటుంది. అయితే టీవీల్లో ఇలా నిమిష నిమిషానికి యాడ్స్‌లో జనానికి కనిపించి బోర్ కొట్టించడం తనకి ఇష్టం లేదని నయనతార భావిస్తుందనేది ఆమె సన్నిహితుల ఉవాచ.**


షాతో చితకబాదింది.

బెల్ మోగడంతో చెప్పు అక్కడ పడేసి ఎవరొచ్చారో కన్‌ఫామ్ చేసుకుని తలుపుతీసింది. ఎదురుగా తన ఫ్రెండు కావ్య. ఇద్దరు పి.సి.లు, ఎస్.ఐతో నిలబడింది. వినోద్ దాదాపు అచేతనాస్థితిలో వున్నాడు. ''పోలీసు దెబ్బల్ని మించి కొట్టారు'' అంటూ వినోద్‌ని కస్టడీలోకి తీసుకున్నాడు ఎస్.ఐ.

''నా స్నేహితురాలికి చేసిన ద్రోహానికి ఈ శిక్ష తక్కువే. ఇన్నాళ్ళకి నా కసి తీర్చుకునే అవకాశం వచ్చింది. వీడి పాపం పండి, నా ప్రమేయం లేకుండానే తనే ట్రాప్‌లో పడ్డాడు. అన్నట్లు సూర్య, మురళి పట్టుబడ్డారా!'' అంది.

''దొరక్క ఎక్కడకి పోతారు? మీరు సెల్ నెంబర్లు ఇంటిమేట్ చేసారు కదా! ఈ కావ్యగారి సహకారంతో కథ నడిపాం. ఒక్క దెబ్బకు 'రెండు విలన్లు'. అత్తారింట్లో మర్యాదలు పొందుతున్నారు. ఇక వీడు కూడా దొరికాడు. కాబట్టి మాకు శ్రమ తగ్గినట్లే! అయినా ఒకసారి స్టేషనుకు వచ్చి స్టేట్‌మెంటిస్తే ఎఫ్.ఐ.ఆర్. ఫైలు చేస్తాం'' అన్నాడు ఎస్.ఐ.

ఆమె అంగీకారంగా తలూపి అక్కడున్న డివిడిని, షెల్ఫు లోపలి అరల్లోని సిడిలు చూపించింది. ''ఇదిగో మీకు కావలసిన సాక్ష్యాలు, ఆధారాలు వీటిల్లో వుంటాయి. మరి మీరు అనుమతిస్తే మేము వెళ్తాము. మా ఇంట్లో వారు వెయిట్ చేస్తూ వుంటారు'' అంది.




స్వరూప అయిడెంటిటీ తీసుకుని స్టేషనుకి రమ్మని ఇంకోసారి చెప్పి వినోదింటికి తాళం వేసి వారు వెళ్ళిపోయారు.

ఆటో ఎక్కుతూ కావ్యకి చెప్పింది ''మా ఇంటికొకసారి రా! ఇద్దరం కలసి, స్టేషను కెళ్ళి స్టేటుమెంటిచ్చి ఆ వెధవల మెడకి ఉచ్చుపూర్తిగా తగిలిద్దాం'' అంది కసిగా. కావ్య సరేనని తలూపుతూ స్నేహితురాలి ధైర్యానికి సమయస్ఫూర్తికి మెచ్చుకోకుండా వుండలేకపోయింది.

ఇంటికి చేరిన స్వరూప శుభ్రంగా షవరు బాత్ చేసింది. అతడెక్కడ తగిలాడో గుర్తు చేసుకుని డెట్టాల్‌తో మళ్ళీ స్నానం చేసి తృప్తి పడింది. తల్లీ, తండ్రి అడిగిన దానికి అన్యమనస్కంగా జవాబిచ్చి, అన్నం తినేసి తన రూములోకి వచ్చి అలసటుగా కళ్ళు మూసుకుంది.

కళ్ళ ముందు 'నేను మోసపోయాను. ఆత్మహత్య తప్ప వేరే గతిలేదు' అని విలపిస్తున్న తన ప్రాణస్నేహితురాలు తులసి మోహం కనిపించి, అశాంతిగా లేచి తులసి రాసిన చివరి ఉత్తరం పంపిన ఫోటోని ఒకసారి చూసి వీటిని కూడా ఎస్.ఐకి హ్యాండోవరు చేయాలనుకుంది. తులసి ఉత్తరంలోని విషయం కళ్ళముందు కదలాడింది.

అందులో- వినోద్‌తో పరిచయం, అతడి ప్రేమలో పడి ఎలా మోసపోయిందీ వివరంగా రాసింది. ''నీకు ఈ విషయం చెప్పాలని ఎన్నోసార్లు అనుకున్నాను. కానీ ఎందుకో ఆశ్చర్యపరచాలనుకున్నాను. ఎన్నోసార్లు నన్ను 'తొందరపాటు ఎక్కువ, ఏ పనయినా ఆలోచించి చెయ్యి' అనేదానివి. ప్రతి పనికీ స్వంత ఆలోచనలేక నీ మీదనే ఆధారపడేదాన్ని. అందుకే శని నెత్తిన తాండవించి ఈ విషయంలో నా స్వంత తెలివి ఉపయోగించి దాని ఫలితాన్ని పొందాను''.

''మా కాలేజీలో వినోద్ నాకు సీనియర్. నేను ఎక్కడ ఎదురుపడినా, నన్ను పరిశీలనగా చూసేవాడు. మొదట్లో పట్టించుకోకపోయినా, ఆ తర్వాత తమాషాగా అనిపించి, నేనే అతడినిని గమనించసాగాను. అతడి మాటల మత్తులో పడి నన్ను ప్రేమిస్తున్నాడని పూర్తిగా నమ్మాను. అతడి క్లోజు ఫ్రెండ్సు సూర్య, మురళి కూడా వినోద్‌కి నేనంటే ఎంతిష్టమో చెపుతూ వుండేవారు. ఒక రోజు నన్ను వాళ్ళ పేరెంట్సు చూస్తా

## తమన్నా డబ్బింగ్?

**అందాల భామ తమన్నాకి 'యూత్'లో మంచి ఫాలోయింగే వుంది. 'హ్యాపీడేస్' సినిమాతో ఇంతటి క్రేజీని సంపాదించుకున్న ఆమె స్వతహాగా తెలుగు అమ్మాయి కాకపోయినా తనే స్వయంగా డబ్బింగ్ చెప్పాలని అనుకుంటోందిట. అందుకని తెలుగుని యుద్ధప్రాతిపదికన నేర్చుకుంటోందిట. నాగార్జున మేనల్లుడు 'సుశాంత్' హీరోగా వస్తున్న 'కాళిదాసు' సినిమాతోనే ఈ డబ్బింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని భావిస్తోందిట. అది గనక కుదరకపోతే అల్లు అర్జున్‌తో నటించే సినిమా నుంచైనా తన పాత్రకి తనే డబ్బింగ్ చెప్పాలనుకుంటోందిట.**



నంటున్నారనీ, వాళ్ళకి నచ్చితే పెళ్ళి సెటిలయినట్లే ననీ చెప్పాడు. అతడి మీదున్న వెర్రి నమ్మకంతో వేరే ఆలోచన లేకుండా అతడితో వెళ్ళాను. అమ్మా, నాన్న వచ్చేవరకూ వెయిట్ చేయమని కూల్‌డ్రింకిచ్చాడు. ఏ మాత్రం సందేహించక అది తాగి మత్తుగా పడిపోయాను. చాలా రాత్రయ్యాకా మెలకువ వచ్చింది. అస్తవ్యస్తంగా వున్న నా బట్టలు, నా పరిస్థితి ఏమిటో చెప్పాయి. వినోద్ కల్ల బొల్లి రాగాలు తీసాడు. కంట్రోలు చేసుకోలేకపోయా నంటూ అతడేం చెప్పినా నమ్మక తప్పని స్థితి.

ఇంట్లో వారికి నా ఆలస్యానికి అబద్ధం చెప్పి తప్పించుకున్నా భగవంతుడు వేసిన శిక్ష నుంచీ తప్పించుకోలేకపోయాను. గర్భవతినయాను. 'తప్పు ఎన్ని సార్లు చేసినా ఒకటే'నని తరచూ తన రూముకి రమ్మని బలవంతం చేసే వాడు. కాదన లేని బలహీనత. పెళ్ళి చేసుకోమని ప్రాధేయప డ్డాను. దానికి వినోద్ విలాసంగా నవ్వి 'నా ప్రశ్నకు సమాధానం చెబితే పెళ్ళాడతా'నని షెల్ఫులోంచి సిడిని తీసి డివిడిలో ఆన్ చేసి చూపించాడు. నా ప్రేమ విషయం నీకు చెప్పకుండా దాచి ఎంత పార పాటు చేసానో అతడి ఉచ్చులోకి ఎలా బిగుసుకున్నానో అర్థం అయింది.

ఆ సిడిలో వినోద్‌తో పాటు సూర్య, మురళి కలిసి నన్ను మత్తులో వుంచి 'మానభంగం' చేసారు. దాన్ని వీడియో తీసారు. వినోద్ తన అసలు రంగు బయట పెట్టాడు. 'మా ముగ్గురిలో నీ బిడ్డకు తండ్రెవరో మాకే కాదు నీకు కూడా తెలీదు కాబట్టి బుద్ధిగా అబార్షన్ చేయించుకుని మా బ్లూఫిల్మ్ బిజినెస్‌కి సహకరించు లేకపోతే ఈ సీడీ కాపీలు అందరికీ పంచుతా'నని బ్లాకుమెయిల్ చేసాడు. నాకు తగిలిన ఈ పిడుగు పాటుకి ఎలా తట్టుకోవాలో అర్థం కాక 'అంతపని చేయకు మళ్ళీ రేపొస్తా'నని నమ్మించి బయటప డ్డాను. ఈ పాపపంకిలమయిన బ్రతుకు నా వల్ల కాదు. ఈ ఉత్తరం, వాడి ఫోటో నీకు పంపు తున్నాను. ఆ ముగ్గురికీ శిక్షపడేలా చేసి, నా ఆత్మకి శాంతి కలిగించు నా ఆఖరి కోరిక తీరుస్తావు కదా!''

తులసికి జరిగిన అన్యాయానికి స్వరూప రక్తం మరిగిపోయింది. ఆ లెటరు పోలీసులకిస్తే, కేసు తారుమారు కావచ్చును.. కాబట్టి వాళ్ళని 'రెడ్ హ్యాండెడ్'గా పట్టి వ్వాలి. వినోద్ ఫోటో వుండడంతో అతడిని ట్రేస్ చేయడం కష్టం కాలేదు. అతడిని కాస్త కవ్వించేసరికి ఆడపిచ్చి వున్న అతడు తేలిగ్గానే వలలో పడ్డాడు.


మూడు నెలలు అతడిని తన చుట్టూ తిప్పు కుని పెళ్ళంటూ వెంటపడింది. అనుకున్నట్లుగానే ఇంటికి రమ్మని ఆహ్వానించాడు. పాపం పండి, అతడి ఫ్రెండ్సు సూర్య, మురళి సెల్‌కి ఫోను చేసి తమ నెంబరు తామే ఇచ్చుకున్నారు. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయక వినోద్ సెల్‌ఫోన్లోని నెంబర్లు తన ఫ్రెండు కావ్యకి చెప్పింది. ఆమె పోలీ సుల సమక్షంలో వారికి ఫోను చేసి తనకి యాడ్ ఫిల్ములో నటించే ఇంట్రస్టు వుందని వినోద్‌కి పరి చయం చేసి ఛాన్సిప్పిస్తే వారిద్దరి ఋణం వెంటనే తీర్చుకుంటానని ఫలానా చోటుకి రమ్మని చెప్ప డంతో వారిద్దరూ ఎగిరి గంతేసి మొదటి ఛాన్సు తాము తీసుకున్నాకా, ఆ తర్వాత వినోద్‌కివ్వాలని, ఆమె చెప్పిన చోటకి వచ్చి డైరెక్టుగా పోలీసుల చేతికి చిక్కారు.

ఆ తర్వాత వినోద్‌ను బంధించి తన ఫ్రెండుని నమ్మించి ద్రోహం చేసినందుకు జన్మలో మరచిపో లేనంతగా హింసించి కసి తీర్చుకుంది. తను కొట్టిన దెబ్బలకు అతడి 'మగతనం' మంటగలసిపోయి ఇక జన్మలో ఏ స్త్రీ జోలికీ పోలేడు.

తులసి రాసిన ఉత్తరాన్ని ఎ.సి.పి.కి హ్యాండోవర్ చేసింది. ఆ సరికే అతడి రూము సోదా చేసి ఆడపి ల్లలను యాడ్ ఫిల్ముల పేరుతోనూ, ప్రేమ పేరు తోనూ వంచించి తీసిన సిడిలు స్వాధీనం చేసుకు న్నారు.

## కరీనా కమాల్!

**సైఫ్ అలీ ఖాన్ కొత్త గాళ్‌ఫ్రెండ్ కరీనాకపూర్ అనే సంగతి అందరికీ తెలుసు. వీళ్లిద్దరూ కలిసి నటిస్తున్న 'తషన్' సినిమాలో సైఫ్ కొడుకు (తల్లి అమృతా సింగ్-మాజీ హీరోయిన్) ఇబ్రహీం కూడా చిన్న పాత్ర వేస్తున్నాట్ట. తన కొడుకు నటన చూద్దానికి సెట్స్‌కి వచ్చిందిట అమృత. అక్కడే సైఫ్-కరీనా కూడా వున్నారు. ఎక్కడ తన మాజీ భార్య అమృత-తాజా ఫ్రెండ్ కరీనా ఎదురుపడి 'ఇద్దై'పోతారో అని వర్రీ అవు తున్న సైఫ్ ఊపిరి పీల్చుకునేలా అమృతా-కరీనా ఇద్దరూ చేతులు పట్టుకుని తెగ ముచ్చట్లు చెప్పేసు కున్నారట. వీళ్ల తీరుకి యూనిట్‌వాళ్లు కూడా హమ్మయ్య అనుకున్నారట.**


కథా నిలయం
శ్రీకాకుళం

లాకప్‌లో ముగ్గురూ తల లొంచుకుని కూర్చున్నారు. స్వరూప అక్కడికి విజయగ ర్వంతో సమీపించి వారిని చిటికేసి పిలిచింది. ''నేను మీరు వేసే ఎత్తులన్నీ తెలుసు కునే 'పులిబోను'లోకి అడుగు పెట్టాను. మీ వలలో పడి ఆత్మహత్య చేసుకునేం దుకు తులసిని కాను. ధైర్యం, సాహసం నిండి, ఆత్మవి శ్వాసం వున్న 'నేటి మహిళ'ను. ఇక మీరు జీవి తాంతం అత్తగారింట్లోనే సెటి లయి చిప్పకూటి విందులు తింటూ మావగారి మర్యా దలు పొందుదురుగాని గుడ్ బై ఫరెవర్!'' అంటూ వ్యంగ్యంగా నవ్వుతూ బయ టికి నడచింది.

☆